International Day of Yoga
21 June

TELANGANA RISING
CURE - PURE - RARE

T-SAT

# టైమ్స్

E-Magazine from T-SAT NETWORK

Vol. VIII, Issue 31
జూన్ 2026























టి-సాట్ అందిస్తున్న ఉద్యోగ సమాచారంతో..

టి-సాట్ గతవార ప్రసార విశేషాలు మళ్ళీ మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

T-SAT
టైమ్స్
E-Magazine from T-SAT NETWORK



**TSAT.TV**
**JUNE 2026**
Vol. VIII, Issue 31
**http:softnet.telangana.gov.in**

ఇ-మ్యాగజైన్



జీవావరణం వంటి అరుదైన వ్యవస్థలు కలిగివున్న భూగ్రహానికి మరో పేరు నీలి గ్రహం. 71% నీరు, 29% నేలతో సమస్త జీవులకు ప్రాణాధారంగా నిలుస్తోంది. వ్యవసాయ, పారిశ్రామిక, గృహ అవసరాలకు, జీవుల వృద్ధికి, పునరుత్పత్తికి, ప్రధాన వనరులైన బొగ్గు, చమురు, ఖనిజాలు, నిధి నిక్షేపాలకు నిలయం జలావరణం. ఇంతటి నేపథ్యం ఉన్న జలావరణాన్ని పరిరక్షించడం కోసం ప్రతీ యేటా జూన్ 21 నాడు ప్రపంచ హైడ్రోగ్రఫీ దినోత్సవాన్ని జరుపుతారు. సుస్థిర మత్స్య పరిశ్రమ, తీరప్రాంత పర్యాటకం, సముద్ర శక్తి, జీవవైవిధ్య పరిరక్షణతో సహా నీలి ఆర్థిక వ్యవస్థకు మద్దతు ఇవ్వడంలో హైడ్రోగ్రఫీ వైశిష్ట్యాన్ని ఇది నొక్కి చెబుతుంది. అంతర్జాతీయ హైడ్రోగ్రాఫిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగే హైడ్రోగ్రఫీ దినోత్సవం 2026 ఇతివృత్తం "సముద్ర డేటా పంపిణీ విధానంలో మార్పు". సురక్షితమైన నావిగేషన్, సుస్థిర సముద్ర వినియోగం మరియు ప్రపంచవ్యాప్తంగా సముద్ర శాస్త్ర డేటాను సమర్థవంతంగా పంచుకోవడంలో హైడ్రోగ్రాఫర్ల కీలక పాత్రను ఈ థీమ్ పునరుద్ఘాటిస్తుంది. అంతేకాదు, సముద్ర రంగాలలో సమ్మిళిత పాలన, కార్యాచరణ సామర్థ్యం, సమాచారంతో కూడిన నిర్ణయాలను ప్రోత్సహిస్తుంది. ఈ సందర్భంగా థీమ్ లక్ష్యాలు ఫలవంతమవాలని ఆశిద్దాం.

బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి
సీఈవో టి-సాట్

- తరగతి గదుల్లోనే తెలంగాణ భవిష్యత్: ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి
- ఎన్ఎమ్ఎమ్ఎస్ స్కాలర్‌షిప్ విజయగాథలు: టి-సాట్ ప్రత్యక్ష కార్యక్రమం
- స్ఫూర్తి: 9 నంది అవార్డుల గ్రహీత రామకృష్ణతో ముఖాముఖి
- నీట్ ఎగ్జామ్ పై టి-సాట్ ప్రత్యేక డిజిటల్ తరగతులు
- ఆర్ఆర్‌బీ లోకో పైలట్ పరీక్షలు: అవగాహన కార్యక్రమాలు
- జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: గైడెన్స్ క్లాసులు
- కరంట్ అఫైర్స్: మే నెల 2026 తెలంగాణ అంశాలు
- దేశవ్యాప్త సంస్థలు ప్రకటించిన ఉద్యోగ నోటిఫికేషన్ల సమాచారం
- ఆరోగ్యమిత్ర: 30 ఏళ్ళకే కిడ్నీలు ప్రమాదంలోనా?
- తల్లిదండ్రుల సమక్షంలో పిల్లలు ఎదగాలి: డా. వెంకట సుబ్బయ్య
- టి-సాట్ నెట్వర్క్ ప్రసారం చేస్తున్న వచ్చే వారం కార్యక్రమాలు

## తరగతి గదుల్లోనే తెలంగాణ భవిష్యత్: ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి



తెలంగాణ భవిష్యత్ పునర్మిర్మాణం తరగతి గదుల్లోనే ఉందని తాను విశ్వసిస్తున్నట్టు పేర్కొన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి. బుధవారం రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తూ విద్యా వ్యవస్థను వికాసం వైపు నడిపించడానికి టీపీఎస్ లను ఏర్పాటు చేశామన్నారు. ఆరుట్ల టీపీఎస్ తెలంగాణలోని 27 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. తెలంగాణలో ప్రతీ శాసన సభ నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ఏర్పాటు చేసే యోచనలో ప్రభుత్వం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. నాణ్యమైన యూనిఫాంతో పాటు కిట్స్ ను అందిస్తామని, వివక్షతలను దూరం చేసేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ఏర్పాటుచేసామని అన్నారు. నైపుణ్య శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ భవనాన్ని డిసెంబరు 9న ప్రారంభిస్తున్నట్లు సీఎం వెల్లడించారు. తెలంగాణను దేశానికి రోల్ మోడల్ గా తీర్చి దిద్దుతామన్నారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, ఎంపీలు, శాసన మండలి చీఫ్ విప్, ఎమ్మెల్యేలు, విద్యా కమిషన్ చైర్మన్, సభ్యులు, వివిధ కార్పోరేషన్ల చైర్మన్లు పాల్గొన్నారు.

### NMMS

జాతీయ ఉపకార వేతనం నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ 2025-26 సంవత్సరానికి నిర్మల్ జిల్లా, మస్కాపూర్ ప్రభుత్వ ఉన్నత

Continued on page 02

### NEET

దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ నెల 21న జరుగుతున్న జాతీయ అర్హత పరీక్ష

Continued on page 02

### GENREAL STUDIES

పోటీ పరీక్ష ఏదైనా వాటికి సంబంధించిన సిలబస్ ఆధారంగా అవగాహన కార్యక్రమాలను రూపొందించి ప్రసారం

Continued on Page 05

### AROGYA MITHRA

ఇటీవల కాలంలో 40 ఏళ్ళ లోపు వయసున్న వారిలో కిడ్నీ సమస్యలు పెరుగుతుండటం ఆందోళనకు గురి చేస్తున్నదని నెఫ్రాలజీ డాక్టర్

Continued on page 09

### RAITHUMITHRA

భారతదేశంలో వరి, గోధుమ తర్వాత మొక్కజొన్న పంటను సుమారు 14.4 మిలియన్ హెక్టార్లలో సాగు చేస్తున్నారని

Continued on page 11

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## ఎన్ఎమ్ఎమ్ఎస్ స్కాలర్‌షిప్ విజయగాధలు




జాతీయ ఉపకార వేతనం నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ 2025-26 సంవత్సరానికి నిర్మల్ జిల్లా, మస్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి 26 మంది విద్యార్థులు ఎంపికై తెలంగాణకు ఆదర్శంగా నిలిచారు. అందుకు విద్యార్థులు పట్టుదలతో చదువగా, ఉపాధ్యాయుల అంకితభావంతో విద్యనందించగా, గ్రామస్తులు సహకారం అందించారు. అంతేకాదు, సుమారు 800 మంది విద్యార్థులతో కళకళలాడుతూ మస్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్నో విజయగాధలకు కూడలిగా నిలుస్తున్నది. ఆ సందర్భంగా ఎన్ఎమ్ఎమ్ఎస్ స్కాలర్‌షిప్ కు ఎంపికైన విద్యార్థుల విజయగాధలను, ఉపాధ్యాయుల కృషిని తెలుసుకోవడం కోసం టి-సాట్ ప్రత్యేక ప్రత్యక్ష కార్యక్రమాన్ని ప్రసారం చేసింది. ఇందులో ఎన్ఎమ్ఎమ్ఎస్ పరీక్ష కోసం ఎలా సిద్ధపడ్డాము, తమకు ఎవరెవరు ఎలా సహాయపడ్డారో విద్యార్థులు వివరించారు. విద్యార్థుల కృషిని, వారిని పరీక్షకు ఏవిధంగా సన్నద్ధం చేసారో ఉపాధ్యాయులు వివరించారు. వారి అనుభవాలను వారి మాటల్లోనే వినడం కోసం ఇక్కడ లింక్ ఇవ్వడం జరిగింది.

## స్ఫూర్తి: 9 నంది అవార్డుల గ్రహీత రామకృష్ణతో ముఖాముఖి

హీరో కన్నా ప్రతినాయకుని పాత్రలో అభినయం చేయడం కష్టమని పుచ్చా రామకృష్ణ అన్నారు. టి-సాట్ స్ఫూర్తి కార్యక్రమంలో కథా రచయిత, దర్శకుడు, నటుడు, 9 నంది అవార్డుల గ్రహీత పుచ్చా రామకృష్ణతో ముచ్చటించడం జరిగింది. ఆ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ పదవ ఏట నుంచే తన నట ప్రస్థానం మొదలైందని అన్నారు. బొమ్మ మాట డాక్యుమెంటరీ డ్రామాకు బెస్ట్ డైరక్టర్ గా నంది అవార్డును తన తల్లిదండ్రుల సమక్షంలో తీసుకోవడంతో పాటు వారి ప్రశంసలు కూడా లభించడం ఎప్పటికీ మరచిపోలేనన్నారు. రచయితగా, నిర్మాతగా, దర్శకునిగా దర్పణం అనే నాటికకు, పరమానంద శిష్యులు లో కమెడియన్ గా చేసిన నటనకు, పువ్వు, మనిషి, దర్పణం, చాణక్య సీరియళ్ళకు నంది అవార్డులు వచ్చాయన్నారు. మనసు చూడతరమా, ఇదెక్కడైనా ఉందా, ఒకే ఒక్కడు సీరియల్స్ మంచి పేరు తెచ్చాయని అన్నారు.




## నీట్ ఎగ్జామ్ పై టి-సాట్ ప్రత్యేక డిజిటల్ తరగతులు




దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ నెల 21న జరుగుతున్న జాతీయ అర్హత పరీక్ష కోసం టి-సాట్ డిజిటల్ కంటెంట్ ను ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే. నిపుణ, విద్య ఛానళ్ళలో ప్రతీరోజూ ప్రసారమైన ఈ వారం తరగతులలో ప్రధానంగా జువాలజీ, కెమిస్ట్రీ సబ్జెక్టులలోని అంశాలను నిపుణులు సమగ్రంగా వివరించడం జరిగింది. జువాలజీ సబ్జెక్టులో హ్యూమన్ ఎంబ్రైనిక్ డెవలప్మెంట్, ప్రొడక్టివ్ హెల్త్, ఓజోన్ డిప్లీషన్ ఇన్ స్ట్రాటోస్ఫియర్, మైక్రోబ్స్ ఇన్ హ్యూమన్ వెల్ఫేర్, క్రాష్ కోర్స్ ఆన్ జువాలజీకి సంబంధించిన నాలుగు భాగాలు ప్రసారమయ్యాయి. కెమిస్ట్రీలో కెమికల్ బాండింగ్, కోఆర్డినేషన్ కాంపౌండ్స్, ప్రీవియస్ క్వశ్చన్ పేపర్స్ లో అడిగిన వివిధ ప్రశ్నలను ఉదహరిస్తూ ఏవిధంగా ప్రశ్నలు వస్తాయి వాటికి సమాధానాలు కూలంకషంగా వివరించడం జరిగింది.

## NEET

| |
|---|
| NEET - 2026 \| Zoology : Menstrual Cycle & Fertilization \| T-SAT |
| NEET - 2026 \| Chemistry : Chemical Bonding & Molecular Structure (Part-5) \| T-SAT |
| NEET - 2026 \| Zoology : Human Embryonic Development \| T-SAT |
| NEET - 2026 \| Chemistry - Chemical Bonding & Molecular Structure (Part-6) \| T-SAT |

"తన గతాన్ని ఖండించిన వ్యక్తి తన భవిష్యత్తును తిరస్కరించే వ్యక్తిగా మిగిలిపోతాడు. జీవితంలో ఎన్నో తప్పులకు చోటిస్తాడు" - తోబ్లా లెర్నర్

All Rights Reserved. Copyright ©2019 by SoFTNET
Continuation...

# NEET

- NEET - 2026 | Zoology : Reproductive Health | T-SAT
- NEET - 2026 | Chemistry - Coordination compounds (Part-1) | T-SAT
- NEET - 2026 | Zoology : Ozon Depletion In Strotosphere | T-SAT
- NEET - 2026 | Chemistry - Coordination compounds (Part-2) | T-SAT
- NEET - 2026 | Botany: Microbes in Human Welfare | T-SAT
- NEET - 2026 | Chemistry - Coordination compounds (Part-3) | T-SAT
- NEET - 2026 | Zoology - Crash Course On Zoology (Part-1) | T-SAT
- NEET - 2026 | Zoology - Crash Course On Zoology (Part-2) | T-SAT
- NEET - 2026 | Chemistry - Previous Year Question Paper (Part-1) | T-SAT
- NEET - 2026 | Chemistry - Previous Year Question Paper (Part-2) | T-SAT
- NEET - 2026 | Chemistry - Previous Year Question Paper (Part-3) | T-SAT
- NEET - 2026 | Chemistry - Previous Year Question Paper (Part-4) | T-SAT
- NEET - 2026 | Zoology - Crash Course On Zoology (Part-3) | T-SAT
- NEET - 2026 | Zoology - Crash Course On Zoology (Part-4) | T-SAT

## ఆర్ఆర్‌బీ లోకో పైలట్ పరీక్షలు: అవగాహన కార్యక్రమాలు



రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ లోకో పైలట్ ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖకు చెందిన ఆర్ఆర్‌బీ దేశంలో గల వివిధ డివిజన్లలో ఏర్పడిన ఖాళీల ఆధారంగా నోటిఫికేషన్ విడుదల చేసింది. అందులో భాగంగా సికింద్రాబాద్, ఈస్ట్ కోస్ట్ రైల్వే డివిజన్లలో పరీక్ష రాస్తున్న అభ్యర్థులను ఉద్దేశించి టి-సాట్ ప్రత్యేక అవగాహనా తరగతులను ప్రసారం చేస్తున్నది. మ్యాథమెటిక్స్, మెంటల్ ఎబిలిటీ అండ్ జనరల్ సైన్స్ కు సంబంధించిన సబ్జెక్టులలో సుమారు 300 గంటల కంటెంట్ ప్రసారం చేస్తోంది. ఈ వారం మ్యాథమేటిక్స్ లో ఆల్జీబ్రా, పెర్ముటేషన్ అండ్ కాంబినేషన్స్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో భాగంగా ట్రిగ్నోమెట్రీ, దత్తాంశ వివరణ, జ్యామెట్రీ మొదలైన అంశాలపై పాఠాలు ప్రసారమయ్యాయి. రీజనింగ్ లో కౌంటింగ్ నంబర్స్, కోడింగ్ అండ్ డీకోడింగ్ అంశాలను నిపుణులు వివరించారు.

“మనం ఎంతగా విభేదించినా, అతని ఆలోచనలను తిరస్కరించడం మన హక్కు కాదు” ఆలివర్ బౌడెన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# RRB - ALP

| |
|---|
| RRB - ALP - 2026 \| Maths : Algebra (పార్ట్-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude: Logarithms (సంవర్గమానాలు) (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Maths : Algebra (పార్ట్-3) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude: Trigonometry (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Maths : Algebra (పార్ట్-4) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude: Trigonometry (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Maths : Permutation & Combination \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude: Trigonometry (Part-3) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude: దత్తాంశ వివరణ(Data Interpretation) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Reasoning: Classification \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Geometry (రేఖ గణితం) (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Reasoning : Counting the Number of Triangles Squares (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Geometry (రేఖ గణితం) (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Reasoning : Counting the Number of Triangles Squares (Part-2) \| T-SAT |


## చరిత్రలో ఈ రోజు జూన్ 15

- తెలుగు జాతి గర్వించే మహాకవి శ్రీశ్రీ మరణం – 1983
- కట్టింగేరి కృష్ణ హెబ్బర్ (చిత్రకారుడు) పుట్టినరోజు – 1911
- తెలుగు చలనచిత్ర సంగీత దర్శకుడు చక్రి పుట్టినరోజు – 1974
- ప్రపంచ పెద్దల దుర్వినియోగ అవగాహన దినం
- భారతీయ సామాజిక కార్యకర్త అన్నా హజారే పుట్టినరోజు – 1937
- ప్రకృతి ఫోటోగ్రఫీ దినోత్సవం
- జాతీయ స్మైల్ పవర్ డే / జాతీయ చిరునవ్వు శక్తి రోజు
- వయొలిన్ విద్వాంసుడు ద్వారం భావనారాయణ రావు జయంతి – 1924
- ప్రపంచ ఉక్కు రాజు లక్ష్మీ నారాయణ్ మిట్టల్ పుట్టినరోజు - 1950

"తెలిసినది కొంత, తెలియనిది కొండంత. జ్ఞానసముపార్జనకు 'ఉత్సుకత' శక్తివంతమైన పరికరం" - థామస్ హెన్రీ హక్స్లీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: గైడెన్స్ క్లాసులు




పోటీ పరీక్ష ఏదైనా వాటికి సంబంధించిన సిలబస్ ఆధారంగా అవగాహన కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేయటంలో టి-సాట్ నెట్వర్క్ ముందుంటుంది అనటంలో సందేహం లేదు. టి-సాట్ అందిస్తున్న డిజిటల్ కంటెంట్ లో మ్యాథ్స్, సైన్స్, చరిత్ర, జాగ్రఫీ, ఆర్థిక వ్యవస్థ, స్పోర్ట్స్, జాతీయ, అంతర్జాతీయ సంబంధాలు, కరంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్, జనరల్ స్టడీస్ బిట్స్ మొదలైన అంశాలున్నాయి. ప్రధానంగా నిపుణుల ఆధ్వర్యంలో రూపొందించిన కార్యక్రమాలను "జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్" శీర్షికన ప్రతీరోజూ నిపుణ, విద్య ఛానళ్ళలో ప్రసారం చేస్తుంది. అలాగే అభ్యర్థులు ఏ సమయంలోనైన వీక్షించేందుకు వీలుగా టి-సాట్ యాప్ లలో నిక్షిప్తం చేయడం జరిగింది. ఈ వారం వరల్డ్ జాగ్రఫీ, ఐన్స్ అండ్ టెక్నాలజీ, జనరల్ ఇంగ్లీష్, భారతదేశ ప్రాచీన చరిత్ర అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు.

## GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| World Geography – Oceanography (సముద్ర శాస్త్రం) (Part-2) \| General Studies for All CE \| T-SAT |
| General Science - Science & Technology - Space Sector (Part-1) \| GS for All Competitive Exams |
| General English - Parts of Speech - Interjection \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian History (Ancient) - Mourya Empire (Part-3) (మౌర్య సామ్రాజ్యం) \| General Studies for All CE |
| General Science - Science & Technology - Space Sector (Part-2) \| General Studies for All CE \| T-SAT |
| World Geography - Continents (ఖండాలు) \| General Studies for All C.E \| T-SAT |
| General English - Subject, Predicate & Types Of Sentenses \| General Studies for All CE \| T-SAT |
| Indian History(Ancient)- Post Mauryan Era (Part-1) (మౌర్యుల అనంతర యుగం) \| General Studies for All CE |
| Indian Geography - భారతదేశం - ఉనికి \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| General Science - Science & Technology - Space Sector (Part-3) \| General Studies for All CE \| T-SAT |
| General English - Articles (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian History (Ancient)- Post Mauryan Era (Part-2)(మౌర్యుల అనంతర యుగం) \| General Studies for All CE |
| General Science - Science&Technology - Space Sector (P-4)(అంతరిక్ష రంగం) \|General Studies for All CE |
| General English - Articles (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian Geography - Location & Physical Setting of India (భారతదేశం - విస్తీర్ణం) \| GS for All \| T-SAT |
| Indian History - పుష్యభూతి వంశం (Pushyabhuti Dynasty) \| General Studies For All Competitive Exams |
| Indian Geography - Physiographic Divisions Of India (భారతదేశం - నైసర్గిక స్వరూపం) \| GS for All \|TSAT |
| General Science - Science&Technology - Space Sector (P-5)(అంతరిక్ష రంగం) \|General Studies for All CE |
| General English - Spelling Rules \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian History (Ancient) - Gupta Empire (Part-1) (గుప్త సామ్రాజ్యం) \| General Studies for All CE |

"తీర్పులు పరిమిత జ్ఞానం మీదనే ఇవ్వడం జరుగుతాయి. సందేహాలు ఉండటం సహజం" - జే వుడ్‌మాన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...


# GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

- General Science - Science & Technology-Space Sector (అంతరిక్ష రంగం)(P-6) |General Studies for All CE
- Indian History (Ancient) - Gupta Empire (Part-2) (గుప్త సామ్రాజ్యం) | General Studies for All CE
- Indian Geography - Indian River System (భారతదేశం-నదులు) | General Studies For All Competitive Exams
- General English - Question Tags | General Studies For All CE
- Indian History - Badami Chalukyas - Pallavas (Part-1) | General Studies For All Competitive Exams
- General English - Modal Verbs-May, May Be, Might | General Studies For All Competitive Exams | T-SAT

## చరిత్రలో ఈ రోజు జూన్ 16

- లెఫ్టినెంట్ వాలెంతినా తెరిష్కోవా మొట్టమొదటి మహిళా రోదసీ యాత్రికురాలు గా వోస్తోక్-6 రోదసీలోనికి ప్రయాణించింది – 1963
- 1973 బ్యాచ్‌కు చెందిన కాంచన్ చౌదరి భట్టాచార్య, ఉత్తరాంచల్ డిజిపిగా నియమితులైన తొలి మహిళ – 2004
- మల్లాది రామకృష్ణ శాస్త్రి జన్మదినం (తెలుగు రచయిత) – 1905
- దేశబంధుగా ప్రసిద్ధి చెందిన చిత్తరంజన్ దాస్ మరణం – 1925
- అర్ధశాస్త్ర పితామహుడిగా పేరుగాంచిన ఆడం స్మిత్ జననం – 1723

## కరంట్ అఫైర్స్: మే నెల 2026 తెలంగాణ అంశాలు




పోటీ పరీక్షలకు సిద్ధపడే అభ్యర్థులకు, చదువుకునే విద్యార్థులకు ప్రతీ రోజూ జరుగుతున్న సమకాలీన అంశాలపై జ్ఞానం అవసరం. వాటిపై అవగాహన ఉంటేనే పోటీ పరీక్షలలో అడిగే ప్రశ్నలకు జవాబులు ఇవ్వగలుగుతారు. ఈ నేపథ్యంలో టి-సాట్ ప్రతీ వారం కరంట్ అఫైర్స్ శీర్షికన జాతీయ, అంతర్జాతీయ అంశాలతో పాటు, ముఖ్యమైన తేదీలు, పుస్తకాలు మరియు రచయితల గురించి తెలియజేస్తుంది. ఈ వారం మే నెలలో జరిగిన తెలంగాణ అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో ఆయిల్‌పామ్ సాగులో తెలంగాణకు అగ్రస్థానం లభించడం గురించి, భువనగిరి జిల్లా, శివారెడ్డిగూడెం పంచాయితీకి లభించిన పురస్కారం గురించి వివరించారు. అలాగే సమగ్ర సంక్షేమ కార్డు, తెలంగాణ నెక్స్ జెన్ లైఫ్ సైన్సెస్ విధానానికి మంత్రిమండలి ఆమోదం, హిల్ట్ పోర్టల్ ప్రారంభం, ఇతర అంశాలను వివరించారు.

# CURRENT AFFAIRS

- Current Affairs - Telangana Issues (May - 2026) | T-SAT
- Current Affairs - National Issues (Part-1) | May - 2026 | T-SAT
- Current Affairs - National Issues (Part-2) | May - 2026 | T-SAT
- Current Affairs - International Issues | May - 2026 | T-SAT

"ప్రాణాధారమైన గాలిలా నేను నివాస స్థలాన్ని, అద్భుతమైన పుస్తకాలను ప్రేమిస్తాను" - షోలెం యాష్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# చరిత్రలో ఈ రోజు జూన్ 17

- ఎడారీకరణ మరియు కరువును ఎదుర్కోవడానికి ప్రపంచ దినం
- భాస్కర్ రావు వితోజీరావ్ జాదవ్ జయంతి (భవన కాంట్రాక్టర్) – 1867
- భారత టెన్నిసు క్రీడాకారుడు లియాండర్ పేస్ పుట్టినరోజు – 1973
- అమెరికాకు చెందిన టెన్నిసు క్రీడాకారిణి వీనస్ విలియమ్స్ పుట్టినరోజు – 1980
- బ్రిటిషు భౌతిక మరియు రసాయన శాస్త్రవేత్త విలియం క్రూక్స్ జననం – 1832
- ప్రసిద్ధ తెలుగు రచయిత చిలకమర్తి లక్ష్మీనరసింహం మరణం - 1946

## దేశవ్యాప్త సంస్థలు ప్రకటించిన ఉద్యోగ నోటిఫికేషన్లు

### ఉద్యోగాలు :

- యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో గ్రూప్-ఏ, బి పోస్టులు
- సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ అడ్వాన్స్డ్ కంప్యూటింగ్ లో ప్రాజెక్ట్ ఇంజినీర్, ప్రాజెక్ట్ మేనేజర్ తదితర పోస్టులు
- సమ్మక్క, సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో ఫ్యాకల్టీ పోస్టులు
- ఖరగ్ పూర్ - ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ సెక్షన్ ప్రొఫెషనల్ ట్రెయినీ పోస్టులు
- బెంగళూరు - భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ లో ఇంజినీరింగ్ అసిస్టెంట్ ట్రెయినీ, టెక్నీషియన్ సి పోస్టులు
- పూణే - ఆర్నమెంట్ రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఎస్టాబ్లిష్ మెంట్ లో ఇంటర్న్ షిప్పులు పోస్టులు
- బ్రాడ్ కాస్ట్ ఇంజినీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ లో మెడికల్ రికార్డ్ టెక్నీషియన్, ల్యాబ్ టెక్నీషియన్ తదితర పోస్టులు
- ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్ లో అసోసియేట్ ఇంజినీర్ గ్రేడ్-2, 3 పోస్టులు


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# దేశవ్యాప్త సంస్థలు ప్రకటించిన ఉద్యోగ నోటిఫికేషన్లు

## ఉద్యోగాలు :

- ముంబై - రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో యంగ్ ప్రొఫెషనల్స్ పోస్టులు
- ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్ లో అసోసియేట్ ఇంజినీర్ గ్రేడ్-2, 3 పోస్టులు
- బెంగళూరు – ల్యాబొరేటరీ ఎలక్ట్రానిక్స్ అండ్ రాడార్ డెవలప్మెంట్ ఎస్టాబ్లిష్మెంట్ లో ఇంటర్న్ షిప్పులు
- ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్ లో అసోసియేట్ ఇంజినీర్ గ్రేడ్-2, 3 పోస్టులు
- ముంబై – టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చ్ లో సైంటిఫిక్ ఆఫీసర్, ట్రేడ్స్ మ్యాన్ తదితర పోస్టులు
- సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అప్రెంటిస్ పోస్టులు
- న్యూఢిల్లీ –డిఫెన్స్ సైంటిఫిక్ ఇన్ఫర్మేషన్ అండ్ డాక్యుమెంటేషన్ సెంటర్ లో అప్రెంటిస్ పోస్టులు
- గోరఖ్ పూర్ – ఆల్ ఇండియా  ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో చైల్డ్ సైకాలజిస్ట్, మెడికల్ ఆఫీసర్ పోస్టులు
- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ - స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ లో సీనియర్ లెక్చరర్స్ ఇన్ డైట్ పోస్టులు
- తిరుపతి ఇస్రో – సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ లో టీచింగ్ పోస్టులు
- ఉద్యోగం: తిరుపతి ఇస్రో – సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ లో టీచింగ్ పోస్టులు

## ప్రవేశాలు:

- హైదరాబాద్ – ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చరల్ యూనివర్సిటీలో అగ్రికల్చర్ డిప్లొమా ప్రవేశాలు
- సిద్ధిపేట – శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చరల్ యూనివర్సిటీలో డిప్లొమా ఇన్ హార్టికల్చర్ కోర్సులో ప్రవేశాలు
- బెంగళూరు – పి.వి.నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయంలో పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులో ప్రవేశాలు


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## ఆరోగ్యమిత్ర: 30 ఏళ్ళకే కిడ్నీలు ప్రమాదంలోనా?




ఇటీవల కాలంలో 40 ఏళ్ళ లోపు వయసున్న వారిలో కిడ్నీ సమస్యలు పెరుగుతుండటం ఆందోళనకు గురి చేస్తున్నదని నెఫ్రాలజీ డాక్టర్ డి. శ్రీ భూషణ్ రాజు అన్నారు. ఆరోగ్యమిత్ర కార్యక్రమంలో 30 ఏళ్ళకే కిడ్నీలు ప్రమాదంలోనా? కనిపించని శత్రువు ఎవరు? అనే అంశంపై వివరిస్తూ 60% మంది యువత కిడ్నీ సమస్యలతో హాస్పిటల్స్ లో చేరుతున్నారని అన్నారు. జీవనశైలిలో మార్పులు, కాలుష్యం, జంక్ ఫుడ్స్, జన్యుపరమైన సమస్యలతో కిడ్నీ వ్యాధులు పెరుగుతున్నాయన్నారు. మూత్ర పరీక్ష, రక్త పరీక్ష, ఆల్ట్రాసౌండ్, సీటీ స్కాన్ల ద్వారా మూత్రపిండాల వ్యాధులని నిర్ధారిస్తామని వివరించారు. పుష్కలంగా ద్రవాలు త్రాగాలని, ప్రాసెస్ చేసిన ఆహారాన్ని పరిమితం చేయాలని, పరిశుభ్రతను పాటించాలని అన్నారు. కిడ్నీల మార్పిడి ఉత్తమ చికిత్సని, కిడ్నీలు పూర్తిగా పని చేయనప్పుడు మాత్రమే డయాలసిస్ చేయాలని అన్నారు.

## చరిత్రలో ఈ రోజు జూన్ 18

- ఝాన్సీ మహారాణిగా పేరుగాంచిన రాణీ లక్ష్మీబాయి మరణం – 1858
- సాలీ రైడ్, అంతరిక్షంలో ప్రయాణించిన మొదటి అమెరికన్ మహిళ – 1983
- సిపిఐ నాయకుడు మోటూరి హనుమంతరావు మరణం – 2001
- గోవా విప్లవ దినం (మొదటి సత్యాగ్రహ ఉద్యమం ప్రారంభించబడింది) – 1946
- స్వాతంత్ర్య సమరయోధుడు ధర్మాధికారి దాదా జన్మదినం – 1899
- ప్రపంచకప్ క్రికెట్ లో కపిల్ దేవ్ జింబాబ్వే పై 175 పరుగులు సాధించి ఒక రోజు క్రికెట్‌లో భారత్ తరపున తొలి శతకాన్ని నమోదుచేశాడు – 1983
- పండితుడు, కవి, విమర్శకుడు వేదం వేంకటరాయ శాస్త్రి మరణం – 1929
- రష్యన్ రచయిత మాగ్జిమ్ గోర్కీ వర్ధంతి - 1936

“నేను మిమ్మల్ని జ్ఞానం నుండి రక్షించలేను. మీ జ్ఞానమే మీకు రక్ష” - ప్యాట్రిసియా బ్రిగ్స్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## చరిత్రలో ఈ రోజు జూన్ 19

- సినీ రచయిత, దర్శకుడు, హాస్య బ్రహ్మ జంధ్యాల వీర వెంకట దుర్గా శివ సుబ్రహ్మణ్య శాస్త్రి మరణం – 2001
- ప్రపంచ సాంటరింగ్ రోజు
- ప్రపంచ సికిల్ సెల్ రోజు
- భారతదేశం తన జియో-స్టేషనరీ ఉపగ్రహ "ఆపిల్" ను విజయవంతంగా ప్రయోగించింది – 1981
- కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ పుట్టినరోజు – 1970
- ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్, పద్మశ్రీ నేరెళ్ళ వేణుమాధవ్ మరణం – 2018
- ఆంగ్ల రచయిత సల్మాన్ రష్దీ పుట్టినరోజు – 1947
- నోబెల్ శాంతి గ్రహీత అంగ్ సాన్ సూకీ పుట్టినరోజు – 1945
- సినీనటి కాజల్ అగర్వాల్ పుట్టినరోజు – 1985

## తల్లిదండ్రుల సమక్షంలో పిల్లలు ఎదగాలి: డా. వెంకట సుబ్బయ్య




యాంత్రిక యుగంలో విశ్వం అరచేతిలోకి వచ్చాక ఆర్థిక వలయంలో చిక్కుకుని బంధాలు-బాంధవ్యాలు, మానవతా సంబంధాలకు దూరంగా ఉంటున్నామని క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ సి. వెంకట సుబ్బయ్య అన్నారు. మనోమిత్ర కార్యక్రమంలో డబ్బుకోసం పరుగెడుతూ పిల్లల భవిష్యత్తును కోల్పోతున్నామా? అనే అంశంపై వివరణ ఇస్తూ పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తల్లి ప్రముఖ పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. పిల్లల మూర్తిమత్వం పరిపక్వత చెందాలంటే ఐదు సంవత్సరాలపాటు తల్లిదండ్రుల సమక్షంలో పిల్లలు పెరగాలని అన్నారు. పిల్లల వికాసాభివృద్ధికి డబ్బు ఒక్కటే ప్రాథమిక అవసరం కాదని, తల్లిదండ్రుల ప్రేమ, సమయం, మానసిక విధానంపై పిల్లల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. పిల్లలు సంఘర్షణలకు లోనుకాకుండా షరతులు లేని సంబంధబాంధవ్యాలు కొనసాగించాలని అన్నారు.

## చరిత్రలో ఈ రోజు జూన్ 20

- ప్రపంచ శరణార్థుల దినోత్సవం
- అర్జెంటీనా పతాక దినం
- ఎస్ఎన్‌డిటి మహిళా విశ్వవిద్యాలయం పూణేలో స్థాపించబడింది – 1916
- ప్రముఖ భారత పక్షి శాస్త్రవేత్త సలీం అలీ మరణం – 1987
- భారతీయ ఆంగ్ల నవలా రచయిత, కవి మరియు పద్మశ్రీ అవార్డు గ్రహీత విక్రమ్ సేథ్ పుట్టినరోజు – 1952
- భారత మాజీ క్రికెట్ క్రీడాకారుడు రమాకాంత్ దేశాయ్ జననం – 1939

"తేనెపట్టు చుట్టు తేనెటీగలున్నట్టు, మీ హృదయం కూడా మీ జ్ఞానమనే నిధి చుట్టూనే తిరుగుతూంటుంది" - ఫ్రెడరిక్ నీట్షే

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## రైతుమిత్ర: మొక్కజొన్న సాగులో మెళకువలు - సలహాలు

భారతదేశంలో వరి, గోధుమ తర్వాత మొక్కజొన్న పంటను సుమారు 14.4 మిలియన్ హెక్టార్లలో సాగు చేస్తున్నారని వ్యవసాయ శాస్త్రవేత్త డా. డి. శ్రావణి తెలియజేశారు. ఈ వారం టి - సాట్ నెట్వర్క్ నిర్వహించిన వ్యవసాయ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొని మొక్కజొన్న సాగులో మెళకువలు అనే అంశంపై మాట్లాడుతూ మొక్కజొన్న ప్రాముఖ్యత గురించి వివరించారు. మొక్కజొన్న పంటలో వచ్చే కొన్ని రకాల వ్యాధులు, తెగుళ్లు, కీటకాల నివారణ చర్యలు, విత్తనాల ఎంపిక, విత్తనోత్పత్తి, నీటి ఎద్దడి సమస్య, కలుపు నివారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. అలాగే సాగుకు అనుకూలమైన మొక్కజొన్న రకాలను ఎంచుకొని ఏ సమయంలో విత్తుకోవాలో వివరించారు. మొక్కజొన్న పంటకు సరైన ఎరువులను వినియోగించడం ద్వారా రైతులు ఎక్కువ లాభం పొందవచ్చన్నారు.



## చరిత్రలో ఈ రోజు జూన్ 21

- ప్రపంచ సంగీత దినోత్సవం
- ప్రపంచ యోగ దినోత్సవం – 2015
- తెలంగాణ సిద్ధాంతకర్త కొత్తపల్లి జయశంకర్ మరణం – 2011
- సత్యం కంప్యూటర్స్ సర్వీసెస్ తన కొత్త బ్రాండ్ గుర్తింపును మహీంద్రా సత్యం ఆవిష్కరించింది – 2009
- చక్రవర్తి రాజగోపాలాచారి భారతదేశానికి చివరి గవర్నరు జనరల్ గా నియమితుడైనాడు – 1948
- సంభాషణ రచయిత, నటుడు పరుచురి వెంకటేశ్వర రావు పుట్టినరోజు - 1944
- పశ్చిమ బెంగాల్‌లో వామపక్షాలు అధికారంలోకి వచ్చాయి – 1977
- పాకిస్తాన్ మొదటి మరియు ఏకైక మహిళా ప్రధాన మంత్రి బెనజీర్ భుట్టో పుట్టినరోజు – 1953
- రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్.యస్.యస్.) వ్యవస్థాపకుడు కె.బి.హెడ్గేవార్ మరణం – 1940
- ఫాదర్స్ డే - జూన్ 3వ ఆదివారం

"స్పష్టమైన జ్ఞానం ఎన్నో సారస్వతాల నుండి అనువదించబడినది. కాని అవన్నీ అసంపూర్ణమైనవని గుర్తించండి"- పాట్రిక్ రోత్‌ఫస్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

### వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

జూన్ 22nd

Rythumithra

04:00PM – 05:00PM

జూన్ 25th

MANO MITHRA

04:00PM – 05:00PM

జూన్ 26th

Aarogya Mithra

04:00PM – 05:00PM

జూన్ 27th

Vyavasayam

04:00PM – 05:00PM



"తన గతాన్ని ఖండించిన వ్యక్తి తన భవిష్యత్తును తిరస్కరించే వ్యక్తిగా మిగిలిపోతాడు. జీవితంలో ఎన్నో తప్పులకు చోటిస్తాడు" - తోబ్లా లెర్నర్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| జూన్ 23rd<br>Horticulture<br>04:00PM – 05:00PM | జూన్ 22 నుంచి జూన్ 28 వరకు<br>RAILWAY RECRUITMENT BOARD<br>06:00 AM to 07:00 AM<br>07:00 AM to 08:00 AM |
| జూన్ 24th<br>Saagu Chattalu<br>04:00PM – 05:00PM | జూన్ 28th<br>AAROGYAMITHRA<br>11:00AM - 12:00PM |
| జూన్ 22 నుంచి జూన్ 28 వరకు<br>VYAVASAYAM SPECIAL<br>05:00AM – 06:00AM | జూన్ 28th<br>MANOMITHRA<br>12:00PM – 01:00PM |
| జూన్ 22 నుంచి జూన్ 28 వరకు<br>OSMANIA UNIVERSITY<br>08:30AM – 10:00AM | జూన్ 22 నుంచి జూన్ 28 వరకు<br>DR. BROAU<br>01:00PM – 02:00PM |
| జూన్ 28th<br>Spoorthy<br>11:00AM – 12:00PM | జూన్ 22 నుంచి జూన్ 28 వరకు<br>CURRENT AFFAIRS<br>02:30PM – 03:00PM |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
| --- | --- |
| జూన్ 22 నుంచి జూన్ 28 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>12:00PM – 01:00PM 03:00PM – 04:00PM | జూన్ 22 నుంచి జూన్ 28 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>05:00PM - 06:00PM<br>08:00PM - 09:00PM |
| జూన్ 22 నుంచి జూన్ 28 వరకు<br>CURRENT AFFAIRS<br>01:30PM – 02:00PM | జూన్ 22 నుంచి జూన్ 28 వరకు<br>OSMANIA UNIVERSITY<br>10:00PM – 11:30PM |
| జూన్ 22 నుంచి జూన్ 28 వరకు<br>DR. BRAOU<br>02:00PM – 03:00PM | జూన్ 22nd<br>Spoorthy<br>05:00PM – 06:00PM |
| జూన్ 22 నుంచి జూన్ 28 వరకు<br>RAILWAY RECRUITMENT BOARD<br>09:00 PM to 10:00 PM<br>10:00 PM to 11:00 PM | |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Md. Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation; B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live
YouTube Subscribe
LIKE US ON facebook
Follow us on X
https://www.youtube.com/tsatnetwork https://www.facebook.com/tsatnetwork https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET